మీ గళం.. మా కలం..!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :22 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 27-06-2025 పేజీలు :8 వెల : 3 రూ



# రేవంత్ సర్కార్ మరో శుభవార్త

## ఆ శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీ

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మరో శుభవార్త తెలిపింది. ఆరోగ్యశాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ చేస్తున్నట్లు రేవంత్ ప్రభుత్వం ప్రకటించింది. ఒకేరోజు మూడు వేర్వేరు జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వడానికి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది. ప్రభుత్వ ప్రకటనతో అసిస్టెంట్ ప్రొఫెసర్, డెంటల్ అసిస్టెంట్ సర్జన్స్, స్పీచ్ ఫాథాలజిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో గడిచిన 17 నెలల్లో 8 వేలకుపైగా పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 3212 నర్సింగ్ ఆఫీసర్లు, 732 ఫార్మసిస్ట్, 1284 ల్యాబ్ టెక్నీషియన్, 1950 మల్టీ పర్పస్ ఫీమెల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే ఆయా పోస్టుల ఫలితాలను విడుదల చేయడంతో మెరిట్ జాబితాలు సిద్ధమవుతున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో మెడికల్ కాలేజీల్లోని పోస్టుల భర్తీకి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది. ఈరోజు(గురువారం) సాయంత్రం లేదా రేపు(శుక్రవారం) ఉదయం మూడు నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి.

# ట్రాన్స్‌జెండర్స్‌కి గుడ్ న్యూస్



లక్నో, జూన్ 26: ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి స్వావలంబన చేకూర్చడానికి, సమాజంలోని ప్రధాన స్రవంతితో వాళ్లని మమేకం చేయడానికి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం చొరవ తీసుకోనుంది. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని ఆ రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లను 'సీఎం యువ అభియాన్' స్కీమ్‌తో అనుసంధానించబోతుంది. ఈ పథకం ద్వారా వారికి నైపుణ్యాల ఆధారంగా శిక్షణ ఇచ్చి, స్వయం ఉపాది కోసం రుణ సహాయం కూడా అందించబోతున్నారు. తద్వారా ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీని ఆర్థికంగా

2లో

# తెలంగాణను జల్లెడ పడుతున్న 'గద్దలు'..

తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం డ్రగ్స్ నివారణపై ప్రత్యేక దృష్టి సారించింది. అక్రమ గంజాయి పెంపకంతో పాటు డ్రగ్స్ వాడకంపై ఉక్కుపాదం మోపుతోంది. ఈ నేపథ్యంలోనే డ్రగ్స్ రహిత రాష్ట్రం కోసం తెలంగాణ ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ ను రంగంలోకి దింపారు. డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రం కోసం ఈగల్ నేటి నుంచి పని మొదలు పెడుతోందని సీఎం రేవంత్ తెలిపారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాల్లో ఈగల్‌కు సంబంధించిన ఓ కీలక ప్రకటన చేశారు. ఆ ప్రకటనలో..'తెలంగాణ భూభాగంలో ఒక్క గంజాయి మొక్క మొలిచినా.. డ్రగ్స్‌తో రాష్ట్రంలోకి ప్రవేశించినా ఇక పై నిశితంగా గమనిస్తుంది. తస్మాత్ జాగ్రత్త. శిక్షణ పొందిన గద్దలు తెలంగాణ భూభాగాన్ని నిత్యం జల్లెడ పడతాయి. గంజాయిని గమనించినా.. డ్రగ్స్ ఆనవాళ్లను పరిశీలించినా.. క్షణంలో పట్టేస్తాయి. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రజా ప్రభుత్వంతో ప్రతి ఒక్కరు కలిసి నడవాలని కోరుతున్నాను' అని అన్నారు.

# మరోసారి సీఎం కుర్చీపై జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు!



గురువారం ఏర్పాటు చేసిన ఓ మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సీఎం సీటుపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చి.. రేవంత్ రెడ్డి సీఎం అయ్యేందుకు ప్రయత్నిస్తున్నారని..ఆయన సీఎం పదవి నుంచి దిగిపోయాక, అంతే రాబోయే తొమ్మిదేళ్ల తర్వాత సీఎం అయ్యేందుకు తాను ప్రయత్నిస్తున్నానని జగ్గారెడ్డి అన్నారు. రాబోయే ఐదేళ్ల కోసం సీఎం రేవంత్ ఇప్పటికే ప్రజల ముందు అప్పీల్ పెట్టుకున్నారని.. మరో 9ఏళ్ల తర్వాత సీఎం అయ్యేందుకు తాను కూడా ప్రజల ముందు అప్పీల్ పెడుతున్నానని తెలిపారు.ఇదిలా ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన అద్భుతంగా సాగుతుందని ఆయన అన్నారు. గతంలో రైతు బంధు వేసేందుకు బీఆర్ఎస్ ఐదు నెలల టైం తీసుకునేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతుభరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమచేసిందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ హయంలో డబ్బులు అందుబాటులో ఉండి కూడా వేయలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు కడుతూ కూడా రైతు భరోసా వేసిందన్నారు.

2లో

# కంచ గచ్చిబౌలి భూములపై సెబీ చైర్మన్‌కు హరీష్‌రావు ఫిర్యాదు



హైదరాబాద్: కంచెగచ్చిబౌలి భూములను తాకట్టు పెట్టి రుణాలు సమీకరించడం సెబీ నిబంధనలకు విరుద్ధమంటూ సెబీ చైర్మన్‌కు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు %ఘశీ%) ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు, ఆధారాలతో సెబీకి ఇవాళ(గురువారం) హరీష్‌రావు లేఖ రాశారు. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్ల అప్పులు టీజీఐఐసీ ద్వారా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక అవకతవకలను లేఖలో ఎండగట్టారు. సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక కమిటి ప్రకారం ఈ భూమి అటవీ భూమిగా గుర్తించిందని, అటవీ ప్రాంతాన్ని ధ్వంసం చేసిన అధికారులను జైలుకు పంపుతామని సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని లేఖలో హరీష్‌రావు ప్రస్తావించారు. ఈ వాస్తవాలను దాచిపెట్టి, భూమిని తాకట్టు పెట్టి రుణాలు సమీకరించడం సెబీ నిబంధనలకు విరుద్ధమని హరీష్‌రావు తెలిపారు. టీజీఐఐసీ (%ు+××జ%) వార్షిక ఆదాయం రూ.150 కోట్లు కన్నా తక్కువే అయినా వేల కోట్ల అప్పులు తీసుకోవడం ఆర్థిక అవకతవకల్లో పాల్పడటంలో భాగమేనని హరీష్‌రావు అన్నారు. ప్రైవేట్ కంపెనీని పబ్లిక్ కంపెనీగా మార్చడంలో పారదర్శకత లేదు, సెబీ నియమ నిబంధనలు పాటించారన్న

2లో

# పాక్ తోక వంకర..

## మరోసారి ప్రధాని మోదీపై విషంకక్కిన ఆ దేశ రక్షణ మంత్రి..!



పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా మొహమ్మద్ ఆసిఫ్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురించి తప్పుగా మాట్లాడి, సొంత ప్రజల నుంచే ఛీత్కారాన్ని ఎదుర్కొంటున్నారు. బుద్ధి మార్చుకోవాలంటూ ఆయనకు సలహా ఇవ్వడం మొదలుపెట్టారు. ఒకవైపు, పాకిస్తాన్ ప్రధాన మంత్రి, విదేశాంగ మంత్రి, పాక్ ఆర్మీ చీఫ్ భారతదేశంతో మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఖవాజా ఆసిఫ్ భారతదేశంపై విషం

2లో

# డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఏంటో చూపిస్తున్నాం..

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు..



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఏంటో చూపిస్తున్నామని చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే కేవలం ఒకపదం కాదనీ.. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే డబుల్ పవర్ అని చెప్పుకొచ్చారు. శక్తిమంతమైన నాయకులు, ప్రభుత్వంతోనే అభివృద్ధి.. అని.. డబుల్ పవర్ ఉంటేనే ప్రాజెక్టులు అవలీలగా పూర్తవుతాయన్నారు. ఇక్కడ శక్తివంతమైన సర్కార్ ఉన్నా, కేంద్రంలోనూ అలాగే ఉంటే.. మరింత బలంగా పనిచేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఏపీలో డబుల్ ఇంజిన్ పవర్ కనిపిస్తోందంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రాజమండ్రిలో కేంద్ర మంత్రి గజేంద్ర షెకావత్ తో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురువారం అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ. రాష్ట్ర అభివృద్ధిలో

2లో

# ట్రాన్స్‌జెండర్స్‌కి గుడ్ న్యూస్

2027 నాటికి ఉత్తరప్రదేశ్ 20,000 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేస్తుందని, ఈ మిషన్‌లో %జజుూ% కీలక పాత్ర పోషిస్తుందని కూడా సీఎం అన్నారు. ఘజియాబాద్‌లో జరిగిన సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (%జజుూ%) స్వర్ణోత్సవ వేడుకలో, దాని కొత్త డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం యోగి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం యోగి 'ఏక్ పెడ్ మా కే నామ్' ప్రచారంలో భాగంగా ఒక మొక్కను కూడా నాటారు.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూన్ 26(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం (27.06.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఘట్కేసర్ టౌన్. మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, శివ రెడ్డి గూడా, మారుతి నగర్, ఘనపూర్, మైసమ్మ గుట్ట.

పోచారం మున్సిపల్ పరిధిలో శుక్రవారం (27.06.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఇన్ఫోసిస్ హాస్టల్ ఏరియా, ఏవి కన్స్ట్రక్షన్ ఏరియా, ఏ ఎస్ బి ఎల్, రాంపల్లి 2 బిహెచ్కె. మధ్యాహ్నం 1430 నుండి 1730 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, నల్ల నరసింహారెడ్డి కాలేజ్ ఏరియా, సదా తల్లి గూడా, సుప్రభాత్ 4, వైభవ్ గార్డెన్, వైభవ్ గ్రీన్ హోమ్స్, వెంకట సాయి ప్రేమ్ నగర్, వినాయక నగర్, రానా బేకరీ ఎక్స్ రోడ్, జే ఆర్ ఎస్ స్కూల్ ఏరియా. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు

# మున్సిపల్ కమిషనర్ కి వీడ్కోలు పలికిన మున్సిపల్ సిబ్బంది



**ఘట్కేసర్ జూన్ 25 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ట్రాన్స్ఫర్ పై సిడిఎంఏకు వెళ్తున్న సందర్భంగా పూల గుచ్చం ఇచ్చి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కవిత యాదవ్ రెవెన్యూ ఆఫీసర్, రాజేష్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, రాజ రమేష్ వార్డ్ ఆఫీసర్, ప్రవీణ్ కుమార్ వాట్ ఆఫీసర్, జి అనిత కంప్యూటర్ ఆపరేటర్, చందు బిల్ కలెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం: జగదీశ్వర్ గౌడ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన సహాయాన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా మియాపూర్ డివిజన్ స్టాలిన్ నగర్ లో నివాసముంటున్న అమూల్య అనే లబ్ధిదారులకు చెక్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు తాత్కాలిక ఆర్థిక భద్రతను అందించే శక్తివంతమైన సాధనం అని అన్నారు. మానవతా దృక్పథంతో ఈ సహాయం పొందిన ప్రతి కుటుంబానికి ఇది కొంత ఊరట ఇస్తుందని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లా సంజీవ్ రెడ్డి, వీరమల్ల వీరేందర్ గౌడ్, తిరుపతి, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్, మానేపల్లి సాంబశివరావు, దోర్నాల రవికుమార్ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, ప్రభాకర్ గౌడ్, రేణుక, సరస్వతి, కవిత, శంకర్ గౌడ్, నవీన్, అశోక్ గౌడ్, భాషిపాక యాదగిరి, దొంతి శేఖర్, పరుశురాములు, డాన్ వెంకట్, సింహా, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మరోసారి సీఎం కుర్చీపై జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు!

మరోవైపు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కూడా జగ్గారెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అంతా ఫోన్ ట్యాపింగ్‌తోనే నడిచిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు అంతా ఏం చేస్తున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిఘా పెట్టిందని. తన ఫోన్ కూడా ట్యాప్ అయినట్టు పోలీసులు తనకు చెప్పినట్టు తెలిపారు. కాంగ్రెస్ నాయకుల ఫోన్‌లు ట్యాప్ చేయడంపైన దృష్టి పెట్టిన బీఆర్ఎస్ గత పదేళ్ల రాష్ట్ర పాలనను గాలికొదిలేసిందని విమర్శించారు. మరోవైపు కేసీఆర్ కుటుంబంపై కూడా జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ ఇల్లు డ్రామా కంపెనీ అయ్యిందని.. కవిత వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే హోదా, స్థాయి కవితకు లేవు అన్నారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ ఒకే స్థాయి వారని.. వారిద్దరూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటే అర్థం ఉంది.. మరీ మధ్యలో కవిత దూరడం ఏంటీ.. అంత అవసరం ఏముందని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ కూతురు మినహా ఆమెకు ఉన్న అర్హత ఏంటని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే ఏంటో చూపిస్తున్నాం.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు..

పర్యాటక రంగం చాలా కీలకమని, ఈ రంగంలో యువతకు ఎక్కువ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించవచ్చని పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు పూర్తయితే దాదాపు 4 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. శక్తివంతమైన నాయకులు, ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి వేగవంతమవుతుందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్ర ప్రగతి పరుగులు పెడుతుందన్నారు. రూ.430 కోట్లతో ఈ రోజు రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నామని, త్వరలోనే రాష్ట్రాన్ని టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 974 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. అలాగే గోదావరి, కృష్ణా, వంశధార వంటి నదీ తీరాలు ఉన్నాయి. మిగతా దేశాల్లో అయితే హోటళ్లు, రెస్టారెంట్లు వంటివి పెట్టి అభివృద్ధి చేస్తారు. మన దేశంలో మాత్రం నదులు మన జీవన విధానం, సంస్కృతిలో భాగం. అందుకే అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా పుష్కరాల రేవును ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేశామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఘాట్ లో ఉన్న ఆలయాల విశిష్టత తెలియజేసేలా ఏర్పాట్లు చేయడంతో పాటు గోదావరి హారతి ఇచ్చేలా తీర్చిదిద్దుతామన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి : కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్‌కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ.. అఖండ గోదావరి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. మోదీ నాయకత్వంలో దేశంలో పర్యటక అభివృద్ధి ఎంతో వేగంగా జరుగుతోంది. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తోందన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రూ.94.44 కోట్లతో రాజమహేంద్రవరం, కడియం, నిడదవోలు పరిసర ప్రాంతాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా 127 ఏళ్ల చారిత్రక నేపథ్యం కలిగిన హేవ్ లాక్ వంతెనను ఆదునీకరించడమే కాకుండా దానిని పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు.

# పాక్ తోక వంకర.. మరోసారి ప్రధాని మోదీపై విషంకక్కిన ఆ దేశ రక్షణ మంత్రి..!

కక్కుతున్నారు. దీనిపై అమెరికాలోని పాకిస్తాన్ మాజీ రాయబారి హుస్సేన్ హక్కానీ ఆసిఫ్ వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ప్రశ్నలు సంధించారు. ఖవాజా ఆసిఫ్ అలాంటి మాటలు మాట్లాడుతున్నారని పాకిస్తాన్ మంత్రుల్లో సమన్వయం లేదా అని అడిగారు.హుస్సేన్ హక్కానీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో ఖవాజా ఆసిఫ్ పోస్ట్‌ను షేర్ చేస్తూ, 'పాకిస్తాన్ కేబినెట్ మంత్రులు ఒకరితో ఒకరు మాట్లాడుకోరా? ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి, ఫీల్డ్ మార్షల్ ప్రపంచవ్యాప్తంగా పాకిస్తాన్ భారతదేశంతో మళ్ళీ మాట్లాడాలని కోరుకుంటున్నారని చెబుతున్నారు. మరి ఇప్పుడు, రక్షణ మంత్రి భారత ప్రధానమంత్రి గురించి అభ్యంతరకరమైన విషయాలు చెబుతున్నారు. అలాంటి భాషతో చర్చలు ఎలా ముందుకు సాగుతాయి?' అని హుస్సేన్ ఫైర్ అయ్యారు. ప్రధాని మోదీపై విషం కక్కినప్పుడు, పాకిస్తాన్ మాజీ దౌత్యవేత్త ఖవాజా ఆసిఫ్‌ను మందలిస్తూ, %-% మీరు అలాంటి భాషతో సొంత ప్రజల నుంచే ఛీత్కారం తప్పదన్నారు.

# కంచ గచ్చిబౌలి భూములపై సెబీ చైర్మన్‌కు హరీష్‌రావు ఫిర్యాదు

విషయంలోనూ స్పష్టత లేదని చెప్పారు. రుణ సేకరణ కోసం మధ్యవర్తులకు రూ. 169.83 కోట్లు బ్రోకరేజ్ చెల్లించిన విషయాన్ని లేఖలో ప్రస్తావించారు. తెలంగాణ అటవీ సంపదను తాకట్టు పెట్టి, అడ్డదారుల్లో రుణాలు సేకరించిన వ్యవహారంపై పూర్తిస్థాయి విచారణ జరపాలని, ఆర్థిక అవకతవకలను బయటపెట్టాలని హరీష్‌రావు సెబీకి విజ్ఞప్తి చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సెబీ నిబంధనలను ఉల్లంఘించిందంటూ హరీష్‌రావు లేఖలో పేర్కొన్నారు.




# మాదకద్రవ్యాల వినియోగం మానవ మనుగడకు హానికరం

**మాదకద్రవ్యాల నిర్మూలనపై ర్యాలి**

**మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి**

**మాదకద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలి**

**సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి**

**సీఐ రఘువీర్ రెడ్డి**

**నాగారం నమస్తే హైదరాబాద్: (జూన్ 26)**మాదకద్రవ్యాల వినియోగం మానవ మనుగడకు హానికరమని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ రెడ్డి అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల ఆధ్వర్యంలో గురువారం మాదికద్రవ్యాల నిర్మూలనపై నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి నాగారం బంగ్లా ఎక్స్ రోడ్డు వరకు ర్యాలీతీసి మానవహారం నిర్వహించి మాదకద్రవ్యాల నిర్ములన కోసం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల పట్ల ప్రజలకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి పెడదారిన పడుతున్నదని తమ ఉజ్వల భవిష్యత్తు అంధకారమయం అవుతుందని మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా భవిష్యత్ కార్యాచరణ ఏర్పరచుకొని లక్ష్యం దిశగా పయణించాలని యువతకు, విద్యార్థులకు సూచించారు అదేవిధంగా ఎక్కడ ఎవరు మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పట్ల ఎప్పటికప్పుడు గమనిస్తూ వారితో స్నేహభావంగా ఉంటూ వారికి మంచి జీవనశైలని అలవాటు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జిల్లా ఎస్పీ ఆదేశాల






మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డ్రగ్స్ వినియోగం వలన కాలేయం దెబ్బ తినడం శ్వాసకోశ సమస్యలు గుండె సమస్యలు నాడీ సంబంధిత నష్టం వంటి అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని తద్వారా ఆర్థికంగా మానసికంగా శారీరకంగా ఎన్నో సమస్యలు వస్తాయని, మానవతా విలువలు తగ్గిపోతాయని అన్నారు. మాదకద్రవ్యాల రహిత గ్రామాలుగా మన గ్రామాలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని పౌరుల యొక్క బాధ్యతలను గుర్తు చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ఇటు ప్రజలు అటు నాయకులు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికిషోర్ శర్మ, ఎంపీడీవో కే మారయ్య, ఎంఈఓ వాసం ప్రభాకర్, డాక్టర్ నాగరాజు, ఎస్సై ఎం ఐలయ్య, పోలీస్ సిబ్బంది,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ చంద్రబాబు, నాగారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం,పంచాయతీ కార్యదర్శులు, సీసీ గిరి, రాజకీయ నాయకులు ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి జోనల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే



**నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):** కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ను కలిసి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించడానికి నిధులు కావాలని వినతి పత్రాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గం లో సమస్యలపై పరిష్కారమే ధ్యేయంగా స్థానిక కార్పొరేటర్లు తో కలిసి గత నెల రోజులుగా నియోజకవర్గం లోని అన్ని డివిజన్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్లతో కలిసి పాదయాత్ర చేశారు.దానిలో ప్రధానంగా కాలనీలలోని సమస్యలను,మంచినీటి సమస్యలను స్థానికులను,అసోసియేషన్ సభ్యులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రతి డివిజన్లో రోడ్ల, డ్రైనేజీ సమస్యలు,మంచినీటి సమస్యలు ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతి పత్రం అందచేశారు. కూకట్ పల్లి సర్కిల్ రూ.1059 .30 లక్షల నిధులు %ు% మూసాపేట్ సర్కిల్ రూ.3490 . 50 లక్షల నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్ ను కోరారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి





**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 26:** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని.. అందుకు పోలీసుశాఖ, యువత, సమాజంలోని అన్ని వర్గాల వారు సమష్టిగా కృషి చేయాలని తుంగతుర్తి తహసిల్దార్ దయానందం పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం-అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురసరించుకొని తుంగతుర్తి మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ర్యాలీలో పోలీసు, ఎక్సైజ్ శాఖ, అధికారులు వివిధ పాఠశాలల విద్యార్థులతో అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు గురువారం వాకథాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ దయానంద్, సీఐ నరసింహారావు, ఎక్సైజ్ సీఐ రజిత, సిడిపిఓ శ్రీజ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించి.. మాట్లాడుతూ సమాజానికి పట్టిన చీడపురుగు లాంటి డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతో ఉన్నదన్నారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతోపాటు కళాశాలల్లో పోలీస్ శాఖ ద్వారా ప్రభుత్వ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.
సాధారణ ప్రజలు, విద్యార్థులంతా డ్రగ్స్ రహిత సమాజం తమ బాధ్యతగా భావించాలన్నారు. మత్తు పదార్థాల బారిన పడడంతో యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందనీ, యువతీ యువకులు వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మద్దిరాల, నూతనకల్ ఎస్సైలు క్రాంతి కుమార్, వీరన్న, ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలు రద్దు చేసి అసలైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేయాలి ..

## ఎంపీడీవో కు వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** ఇందిరమ్మ కమిటీలు రద్దు చేసి అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు గ్రామపంచాయతీలో లాటరీ ప్రకారం ఇవ్వాలని మండల ఎంపీడీవోకు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్. జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ. తక్షణమే ఇందిరమ్మ కమిటీలు రద్దు చేసి . అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కొనియాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఇందిరమ్మ కమిటీలు పేరుతో కేవలం కాంగ్రెస్ నాయకులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.





ఇందిరమ్మ కమిటీలు సభ్యులు పూర్తిగా అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. వృద్ధులకు 4000 వేలు రూపాయలు దివ్యాంగులకు 6000 వేల ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మోసపూరిత హామీలు ఇచ్చిందన్నారు. పింఛన్ కూడా సరైన సమయంలో రావడం లేదన్నారు. మహిళలకు 2500 ఇస్తామని చెప్పి 18 నెలలు గడిచిన ఇంతవరకు ఆ ఊసే ఎత్తడం లేదు అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ఇవ్వకపోతే మరో సారీ యుద్ధానికి సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, బి ఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, పిఏసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ కూతాటి నరసింహులు, మాజీ సర్పంచ్ బానోతు రాజన్న, వంగ అర్జున్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్ సింగ్, పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, మండల యూత్ అధ్యక్షుడు బానోతు నవీన్ నాయక్, ఏల సుందర్, గండిపల్లి యాకయ్య, కారు పోతుల బిక్షపతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

# మత్తుకు బానిసలు కాకండి... మీ జీవితాలు పాడు చేసుకోకండి




**నమస్తే హైదరాబాద్ :** గంజాయి వద్దుజీవితమే ముద్దు అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా నివారణ దినోత్సవం సందర్భంగా సత్యసాయి జిల్లా పుట్టపర్తి పోలీసుల ఆధ్వర్యంలో యువత మరియు విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. అంతకు ముందు పుట్టపర్తి పట్టణంలోని సత్యమ్మ ఆలయం వద్ద నుంచి సత్యసాయి జిల్లా పుట్టపర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల నివారణ మరియు విముక్తి కార్యక్రమంలో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ రత్న, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,పుట్టపర్తి ,కదిరి ఆర్డిఓలు సువర్ణ , శర్మ తోపాటు జిల్లా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున ఆర్టీసీ బస్టాండ్ విద్యాగిరి కలెక్టరేట్ ఎనుముల పల్లిలోని గణేష్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. యువత గంజాయి ,మాదక ద్రవ్యాల మత్తులో పడి విలువైన జీవితం నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని వారి ప్రవర్తిస్తున్న తీరుపై గమనిస్తూ ఉండాలని యువత తల్లిదండ్రులకు సూచించారు. యువత చెడు మార్గంలో పయనిస్తే ఆ బాధ్యత వారి తల్లిదండ్రులపై పడుతుందని హెచ్చరించారు. పిల్లలు ఏం చేస్తున్నారో గమనించి వారిని సరైన మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ మాదక ద్రవ్యాలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ను మాదకద్రవ్య రహిత కేంద్రంగా మారుస్తున్నారని పేర్కొన్నారు. డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దని సూచించారు. గంజాయి మద్యం వంటి మత్తులో తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని అందుకు తల్లిదండ్రులు కూడా పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. యువతీ, యువకుల ప్రవర్తన పట్ల వారి కుటుంబ సభ్యులు నిత్యం గమనిస్తూ పిల్లల నిత్య జీవితాల్లో గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గంజాయి ,డ్రగ్స్ నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈగల్ టీమ్స్ ఏర్పాటు చేసి డ్రగ్స్ గంజాయి అక్రమ రవాణా వాడకంపై పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపే విధంగా పోలీసులకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చారని అన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి డ్రగ్స్ బారినపడి అనేక హింసాత్మక ఘటనలు నేరాలు ,రౌడీయిజం ,దౌర్జన్యాలు జరిగాయని గుర్తు చేశారు. గంజాయి డ్రగ్స్ బారిన పడితే ఆ యువత జీవితం పూర్తిగా నాశనం అవుతుందని హితవు పలికారు. మాదకద్రవ్యాలకు ఎవరు బానిసలు కాకుండా దూరంగా ఉండి తమ జీవితాలకు చక్కని బాట వేసుకోవాలని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ ,గంజాయి రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. డ్రగ్స్ ,గంజాయికి ,యువత ఎంతో దూరంగా ఉండాలని సూచించారు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువత మంచిగా తమ జీవితాలను కొనసాగించాలని కోరారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ, గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలపై పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. అసాంఘిక శక్తులపై పోలీస్ శాఖ ఉక్కు పాదం మోపుతోందని గుర్తు చేశారు. శాంతి భద్రతల విషయంలో పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ బారిన పడితే వారి జీవితాలు నేరమయంగా మారి ఆ జీవితాలు పూర్తిగా నాశనం అవుతాయని పేర్కొన్నారు. గంజాయి వద్దు ...జీవితం ముద్దు అని కార్యక్రమంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో కళాశాల్లో యువతకు ,విద్యార్థులకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండాలంటే గంజాయి ,డ్రగ్స్ తో పాటు మద్యం వాటికి యువత పూర్తిగా దూరంగా ఉండాలని ఎస్పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పోలీసు అధికారులు జిల్లా ఎస్పీ , డి.ఎస్.పి విజయ్ కుమార్ , సిఐలు సునీత నరేందర్ రెడ్డి సురేష్ , మారుతి శంకర్ , ఎస్సైలు లింగన్న మల్లికార్జున్ రెడ్డి , కృష్ణమూర్తి , స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు శ్రీనివాసులు ,కన్వీనర్లు శెట్టివారి జయచంద్ర, మెలే శివశంకర్ ,గోపాల్ రెడ్డి విజయ్ కుమార్ ,వలిపి శ్రీనివాసులు ,రామకృష్ణ మల్లి రెడ్డి ,యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్లతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శ్రీదేవి థియేటర్ రోడ్డు నుండి అమీన్ పూర్ వరకు రూ.45 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి సుధీర్ బాబు గురువారం పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,రాగం నాగేందర్ యాదవ్,డీసీ మోహన్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ట్రాఫిక్ పెరుగుతున్న దృష్ట్యా ప్రజా సౌకర్యార్థం రహదారి విస్తరణ చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు.రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావడం మా లక్ష్యం. ప్రజల సౌకర్యార్థం సమగ్ర ఏర్పాట్లు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం," అని పేర్కొన్నారు.ఆయన మరింత వివరించగా, "రోడ్డు విస్తరణ తో వాహనాల రద్దీ తగ్గి, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడం మాత్రమే కాదు, సమయం ఇంధన ఖర్చు కూడా తగ్గుతుంది. అలాగే, రోడ్డు విస్తరణ పూర్తయిన తర్వాత ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ప్రయాణం అందుబాటులో ఉంటుంది. చుట్టుపక్కల కాలనీలో నివసించే ప్రజలకు, వారికి ప్రయోజనకరమైన మార్గాలను కల్పించే దిశగా కృషి చేస్తాము." అని గాంధీ చెప్పారు.ప్రజలకు అనువైన మౌలిక వసతులు కూడా కల్పించాలని, ట్రాఫిక్ సమస్యలు తగ్గించడానికి, పలు మౌలిక నిర్మాణాలను చేపడుతున్నట్లు



ఆయన తెలిపారు. "ఇటీవల జరిగిన ఫ్లై ఓవర్ లు, లింక్ రోడ్లు, అన్ని ప్రజలకు సహాయం చేయడానికి మాత్రమే. రోడ్డు నిర్మాణాలపై ఖర్చు చేసిన కోట్ల రూపాయల వలన, ప్రజల ప్రయాణాలు సులభంగా జరిగేలా చేయాలని మనదైన ప్రయత్నం," అన్నారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కై గతంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేసారని,సీఎం రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని , శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడతామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ అధికారులు ఎస్ఈ శ్రీ లక్ష్మీ, ఈఈ నామ్యా డీఈ హరీష్ బాబు ఏఈ శివ కృష్ణ యాదవ్ మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు నాయకులు , కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ఉత్తమ పాఠశాల ఎంపికలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిది

**ప్రభుత్వ పాఠశాలలోనే ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు**

**ప్రవేట్ పాఠశాల వద్దు... ప్రభుత్వ పాఠశాల ముద్దు**

**ఉత్తమ పాఠశాలగా ఎంపిక అవడం ఈ గ్రామ ప్రజలుగా మనకు ఎంతో గర్వకారణం**

**దాయం రాజీ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి**

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 26:** ప్రభుత్వ బడుల్లోనే ఉపాధ్యాయుల కృషితో ప్రతిభావంతులైన విద్యార్థులు తయారవుతారని దాయం రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాల సూర్యాపేట జిల్లాలో మండల ఉత్తమ పాఠశాలగా ఎంపికైన సందర్భంగా రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం గ్రామస్తుల సమక్షంలో ఝాన్సీ రాజిరెడ్డి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం సమావేశంలో ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ... మన గ్రామ పాఠశాల జిల్లా స్థాయిలో మండల ఉత్తమ పాఠశాలగా ఎంపిక అవడం ఈ గ్రామ ప్రజలుగా మనకు ఎంతో గర్వకారణం అన్నారు. పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు విద్యాబుద్ధులు నేర్పించడంతో మండల పరిధిలోని పలు గ్రామాల ప్రజలు తమ బిడ్డలను ఈ పాఠశాలలో చేర్పించడం చాలా సంతోషకరమన్నారు. అదేవిధంగా ఈ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల తమ బిడ్డలను ఇదే పాఠశాలలో






చేర్పించడంతో మన గ్రామానికి ఎంతో పేరు ప్రతిష్టలు వస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో ఈ పాఠశాల అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని హామీ ఇచ్చారు.మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. ఈ ప్రాంత విద్యార్థులను మట్టిలో మాణిక్యాలుగా తయారు చేయడానికి ఈ పాఠశాల ఉపాధ్యాయులు కీలకపాత్ర చేస్తున్నారని అన్నారు. వెంపటి ప్రాథమిక పాఠశాలను కార్పొరేటుకు జీటుగా తయారుచేసి పేదలకు నాణ్యమైన విద్యను అందించే దిశగా ముందుకు వెళ్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు.మండల విద్యాధికారి బోయినీ లింగయ్య మాట్లాడుతూ... ఈ పాఠశాల ఇంతలా అభివృద్ధి చెందడానికి ఈ గ్రామస్తుల సహాయ సహకారాలు ఎనలేనివి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బోయినీ లింగయ్య, ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరీ వెంకట్రామ నరసమ్మ, విశ్రాంత ఉపాధ్యాయులు సుదగాని రాజయ్య, మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ భాషబోయిన వెంకన్న, ఎనగందుల మల్లేష్ నేత, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వెంపటి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసీల్దార్ దయానందం

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 26:** విద్యార్థులకు పౌష్టికారమైన ఆహారాన్ని అందించాలని తహసిల్దార్ దయానందం అన్నారు. గురువారం మండల పరిధిలోని వెంపటి ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనం పరిశీలించి మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను చూసి మండలంలో అత్యధిక విద్యార్థులు ఉన్న పాఠశాల కావడంతో ఉపాధ్యాయులను అభినందించారు.పాఠశాలలో 288 మంది విద్యార్థులు ఉండటం ఆనందదాయకం అన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసి పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు.



## తంగేడి పల్లి ప్రభుత్వ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసిన భీమ్ భరత్ ,“!




శంకర్ పల్లి : జూన్ : 26 :నమస్తే హైదరాబాద్ : చేవెళ్ళ మండలం తంగడ పల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లో ఆయా గ్రామ సీనియర్ నాయకులు దాతలు శ్రీ శ్రీకాంత్ రెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలు , బ్యాగ్ లు నోట్ బుక్ లు , పంపిణీ చేసిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రార్థన చేసే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న… అని అన్నారు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్య నీ అందిస్తు మధ్యాహ్నం భోజనం , మరియు రాగి జావా లాంటి ఎన్నో విధాలుగా ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు అందిస్తున్నా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీరు హర్షణీయం అని అన్నారు అదే విధంగా విద్యార్థులు బాగా చదువుకొని మీ లక్ష్యాలను చేరాలని కోరారు.. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ మండల విద్యాధికారి గారికి , హెడ్ మాస్టర్ , %వీఱూ% ప్రధానోపాధ్యాయులు , మరియు ఉపాధ్యాయులు , దాతలు అయిన శ్రీకాంత్ రెడ్డి ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.....

ఈ కార్యక్రమంలో వీరితో పాటు గా పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి మండల విద్యాధికారి పురం దాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ స్కూల్ బ్యాగ్ నోట్ బుక్స్ దాత ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి తలారం హెచ్ఎం రాజశేఖర్ జాకిర్ గయాస్, శ్రీనివాస్ రెడ్డి, మా అమ్మది అమ్జాద్,, ఫయాజ్ రాజేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు....

## స్థానిక పోరులో బిఆర్ఎస్ పార్టీ వైపే ప్రజలు.. ఘన విజయం ఖాయం

### బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఉప్పరి సాయికుమార్



నమస్తే హైదరాబాద్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని బి ఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఉప్పరి సాయికుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కొన్ని నెలలే అయినా ప్రజల విశ్వాసం కోల్పోయిందని ఆరోపించారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం కొనసాగించలేకపోతుందని, ఎన్నికల సమయంలో చేసిన హామీలను ఇప్పటివరకు నెరవేర్చపోవడం ఈ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, రాజీవ్ యువ వికాస్, కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం ,ఇస్తామని ప్రజలకు మాట ఇచ్చి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. అలాగే వంట గ్యాస్ లబ్ధిదారులకు రెండు నెలలే సబ్సిడీ అకౌంట్లో వేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు.కెసిఆర్ హయాంలో రైతులు, ప్రజలు సంతోషంగా ఉన్నారని, అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటూ పార్టీ కోసం కార్యకర్తలు నాయకులు పనిచేస్తే బిఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. హామీలు అమలు చేయని ఈ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని కోరారు.

## కొండకల్ రైల్వే గేట్ నుండి శంకర్ పల్లి రైల్వే స్టేషన్ వరకు రైల్వే పట్టాలపై దూసు కు వెళ్లిన కార్







నమస్తే హైదరాబాద్ : 20 నుంచి 25 సంవత్సరాలు గల ఒక యువతి నార్సింగ్ నుంచి వచ్చి కొండకల్ రైల్వే గేటు వద్దా ముందుకు వెళ్లాల్సిన ఆమె ఎడమవైపు తీసుకుని పట్టాలు ఎక్కి శంకర్పల్లి రైల్వే స్టేషన్ వైపు వెళ్ళ సాగింది అది చూసిన గెట్ మెన్ ఒక్కసారిగా అవ్వకయ్యాడు వెంటనే శంకర్ పల్లి రైల్వే స్టేషన్ మాస్టర్ కి సమాచారం అందించాడు ఉదయం 6: 50 నిమిషాలకు ఈ సంఘటన చోటుచేసుకుం ఉదయము 6:00 నుంచి 10 గంటల వరకు రద్దీగా ఉండే సమయం ఇది 15 నుంచి 20 రైళ్లు వెళ్తాయి కొండకల్ రైల్వే గేట్ నుండి శంకర్పల్లి రైల్వే స్టేషన్ వరకు ఏడు కిలోమీటర్ల దూరం ఉంటుంది, ఈ విషయం తెలుసుకున్న రైల్వే సిబ్బంది చిన్న శంకర్పల్లి వెళ్లే గేటు వద్ద ఆపే ప్రయత్నం చేసింద్రు అయినా గాని ఆపకుండా అలాగే వెళ్ళింది శంకర్పల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గల క్రాసింగ్ వద్ద కారు ముందుకు వెళ్లలేదు అక్కడ ఆమె ఆగిపోయింది అక్కడికి చేరుకున్న రైల్వే సిబ్బంది ఆమెను కారులో నుంచి బయటికి తీయడానికి ఎంత ప్రయత్నించినా బయటకు రాలేదు ఆమె దగ్గర ఉన్న నాంచాక్ తో సిబ్బందిని భయపెట్ట సాగింది సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి అద్దాలు పగలగొట్టి ఆమెను బయటకు తీశాను ఈ సమాచారం అందుకున్న పోలీస్ సిబ్బంది కూడా హుటాహుటిన చేరుకొని ఆమెను అదుపులోకి తీసుకున్నారు అక్కడి నుండి పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లి వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నించగా ఆమె ఏమి చెప్పలేదు ఆమె పిచ్చిదా డ్రగ్స్ ఏమైనా తీసుకుందా తెలుసుకోవడానికి పరీక్షల నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి 108లో తరలించారు పరీక్షల తర్వాత రైల్వే పోలీసులకు అప్పజెప్పారు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ,

## శంకర్ పల్లి, మండలం, కొత్తగూడ, ఎర్ర గూడా గ్రామాలలో నూతన కురుమ సంగం కమిటీ ఎన్నిక “!





నమస్తే హైదరాబాద్ : శంకర్పల్లి మండల కురుమ సంగం అధ్యక్షుడు బండమీది వేంకటేష్, ఆధ్వర్యంలో 26/06/2025 గురువారము రోజున కొత్తగూడ , ఎర్వ గూడా , గ్రామాలలో నూతనంగ కురుమ సంగం కమిటీనీ హెర్పాటు చేయడం జరిగింది, అలాగే సభ్యత్వం కూడా పూర్తి చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల కురుమ సంగం ఉపాధ్యక్షులు శ్రీశైలం,అశోక్, ధరణి రాజు,ఆంజనేయులు,శంకర్పల్లి మార్కెట్ కమిటి డైరెక్టర్ మల్లేష్,గ్రామ కురుమ సంగం పెద్దలు సభ్యులు పాల్గొనడం జరిగింది,కొత్తగూడ కురుమ సంఘం అద్యక్షుడుగా యాదయ్య, ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, ప్రధానా కార్యదర్శిగా గోపాల్,శ్రీనివాస్ గార్లు హెన్నికయ్యారు.ఎర్వ గూడా, కురు మ సంగం అధ్యక్షుడిగా , నర్సింలు ఉపాధ్యక్షుడిగా, గోపాల్, ప్రధాన కార్యదర్శి యాదయ్య , ఎన్నికయ్యారు,

## డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని పెట్రోల్ డబ్బాతో వ్యక్తి హల్ చల్

### ఇల్లు కూల్చి ఆగం చేసింద్రు

### అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టిన బాధితులు







నమస్తే హైదరాబాద్ : గత ప్రభుత్వ పాలనలో రోడ్డు విస్తరణ చేపట్టి తమకున్న కొద్దిపాటి ఇల్లు కూడా కోల్పోవడంతో తమ జీవితాలు రోడ్డు పాలయ్యాయని తమ జీవితానికి నీడ లేకపోవడంతో ఎక్కడ ఏలా బతకాలో తెలియక తమకు నీడ కల్పిస్తారని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి కి తమ గోడు వెళ్ళబోసుకోవడంతో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తాత్కాలికంగా నివాసం ఏర్పాటు చేశారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక మాంకాలమ్మ దేవాలయం నుండి క్యాసారం రింగ్ రోడ్ వరకు గత ప్రభుత్వంలో రోడ్డు విస్తరణ చేపట్టారు. గ్రామంలోని రోడ్డు విస్తరణలో 19 మంది ఇండ్లు కోల్పోగా వారిలో 9 కుటుంబాలు పూర్తిగా ఇండ్లు కోల్పోయామన్నారు .కాగా గత ప్రభుత్వహయాంలో ఎన్నికల సమయం ముందు పట్టణ ప్రజల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కు అధికారులు లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారని కానీ వారి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించలేదని ఇండ్లు కోల్పోయిన తాము తాత్కాలికంగా మేము నివాసముంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మావేనంటూ లబ్ధిదారులు మాతో ప్రతిరోజు గొడవ చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని రోడ్డు విస్తరణ చేస్తున్నప్పుడు మాకు నాయకులు, అధికారులు ఎన్నో మాయమాటలు చెప్పి ఉన్న కాస్త గూడును నేల కుల్చారని తిందామంటే తిండి లేక ఉండడానికి ఇల్లు లేక తాము ఎలా జీవించేదని బాధితులు ఆవేదనతో గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద తాత్కాలికంగా ఉంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మాకే కేటాయించాలని క్యాసారం గ్రామానికి చెందిన బాధితుడు వికలాంగుడైన స్వామి ఆవేదనతో ఆత్మహత్య చేసుకుంటానని పెట్రోల్ డబ్బాతో హల్చల్ చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ స్వామి ని అదుపులోకి తీసుకున్నారు. బాధితులు మాట్లాడుతూ గత ప్రభుత్వం తమకు ఇల్లు లేకుండా చేసిందని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని తమకు ఇల్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## సాయిగూడెం పాల సంఘం చైర్మన్గా ఊదరి రాములు

నమస్తే హైదరాబాద్ : ఆలేరు మండలంలోని సాయి గూడెం పాల సంఘం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. చైర్మన్గా ఊదరి రాములు ఎన్నిక కాగా డైరెక్టర్లుగా కొండ చంద్రారెడ్డి, గంగాధరి రాజులను ఎన్నుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు కొమ్మిడి లక్ష్మారెడ్డి, బీజని బాలరాజ్, బీజని సత్తయ్య, భేతి వెంకట్ రెడ్డి, బొడ్డు అయిలయ్య, బేతి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



నమస్తే హైదరాబాద్ : జూన్ 26 ఆత్మకూరు మండలంలోని తుక్కాపురం ,కూరెళ్ళ, పుల్లాయగూడెం ,కప్రాయపల్లి, రాఘవపురం , నర్సపురం ,దుప్పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు మండల పార్టీ నాయకులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

రాజాపేట జూన్ 26 నమస్తే హైదరాబాద్ : రాజపేట మండలం, బసంతపురం గ్రామానికి చెందిన గుండ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తండ్రి ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు సట్టు తిరుమలేశ్, యూత్ అధ్యక్షులు పల్లె సంతోష్, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు కట్కూరీ రమేష్, మహిళ అధ్యక్షురాలు గుండ్లపల్లి భవాని, ఉపసర్పంచ్ కట్కూరీ శ్రీనివాస్, మెండు మహేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కట్కూరీ మల్లేష్, నన్నబోలు రవీందర్ రెడ్డి, బుధయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలేరు పట్టణంలోని ముడిగే ప్రాంతంలో చెక్ డాం నిర్మించాలి



నమస్తే హైదరాబాద్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వాగులో కొలనుపాక రోడ్డు లోని ముడిగే ప్రాంతంలో గురువారం రోజున సిపిఎం ఆధ్వర్యంలో వాగుని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఆలేరు పట్టణం లోని ముడిగే ప్రాంతంలో చెక్ డాం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. గత సంవత్సరంలో నెలలకొద్ది వాగులో నీరు ప్రవహించినప్పటికీ వాగులో నీరు స్టోరేజ్ కాలేదని దీనివల్ల పట్టణంలోని రైతులకు నీటి సమస్య పరిష్కారం కాలేదని ఈ ప్రాంతంలో నీటిమట్టం పెరగకపోవడం వలన తాగునీటి సమస్య ఉందని అన్నారు. ప్రవహిస్తున్న నీరు వాగులో నిల్వ ఉండకపోవడం వలన యధావిధిగా కింది ప్రాంతానికి వెళ్లిపోయిందని ఈ ప్రాంతంలో స్టోరేజ్ కాలేదని ఆయన అన్నారు. గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నప్పటికీ ఈ ప్రాంతంలో రైతుల సమస్యను తక్షణ పరిష్కారం కోసం ఈ ప్రాంతంలో చెక్ డాం నిర్మించాలని ఈ ప్రాంతమంతా వ్యవసాయ భూములలో అనేక మంది రైతులు వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారని గత సంవత్సరం సాగునీరుకు అనేక అవస్థలు పడ్డారని ఆయన అన్నారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే వెంటనే కల్పించుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి ఈ ప్రాంతంలో చెక్ డాం నిర్మాణం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఎ ఇక్బాల్, సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, నాయకులు మోరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, ఎంఎ మతిన్, బర్ల సిద్దులు, కొరూటూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రజ్యోతి విలేకరిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్ బాబా**



నమస్తే హైదరాబాద్ : ములుగు జిల్లా తాడ్వాయి మండల ఆంధ్రజ్యోతి విలేకరి చల్లకొండ శ్రీకాంత్ రెడ్డి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని అన్నారు.

రోజురోజుకు జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల రక్షణ కోసం రక్షణ చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, రాష్ట్ర నాయకులు సుక్క అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రషీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో ప్రతింటా సౌభాగ్యం: బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్



నమస్తే హైదరాబాద్ : ఇందిరమ్మ రాజ్యంలో ప్రతింటా సౌభాగ్యం అవుతుందని, నిజమైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరేలా ప్రభుత్వ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యమని ఇందిరమ్మ బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. గురువారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు భువనగిరి మున్సిపల్ పట్టణంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు సంబంధించిన ఇళ్ల నిర్మాణ పనులను ఆయన స్వయంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టే ఏ పథకం అయినా ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారంతో ప్రజలకు చేరువలోకి తీసుకొస్తానమని అన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన అనతికాలంలోనే పేదలకు తగిన న్యాయం చేసిందని అన్నారు. ఇవే కాక ఎన్నో ప్రజారంజక పథకాలతో పేదలకు సాయం అయితుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడత రమేష్, గోపె శివ, ఎండి ఇఫ్తాకర్,కడారి నరేష్ యాదవ్,ఎండి షఫీ,నీలం సత్యనారాయణ,దొంతి మోహనదాస్,లబ్ధిదారులు బుల్లెద్దుల స్వప్న,మంద నర్సమ్మ,మంద మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## నాటి ఇందిరా ఎమర్జెన్సీకీ నేటి మోడీ అప్రకటిత ఎమర్జెన్సీ కీ తేడా ఏమీ లేదు

**– సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్**

నమస్తే హైదరాబాద్ : 1975 దేశంలో ఎమర్జెన్సీ ని ప్రకటించి వందలాది మంది ప్రజా నాయకులను,ప్రజాస్వామిక వాదులను,మేధావుల గొంతు నొక్కి,

కమ్యూనిస్టు విప్లవ కారులను బూటకపు ఎన్ కౌంటర్ లలో కాల్చి చంపి,చివరికి ప్రతిపక్ష పార్టీల నాయకులను కూడా వదలకుండా అక్రమంగా అరెస్టులు, జైళ్లపాలు చేసి దేశంలో అప్రజాస్వామిక పాలనను కొనసాగించిన అప్పటి కాంగ్రెస్ ఇందిరా గాంధీ ప్రభుత్వం అనుసరించిన రాజకీయ విధానం అత్యంత ప్రమాదకరంగా,పాశవికంగా మారిందని,దేశంలో కనీస ప్రజాస్వామిక స్వేచ్ఛను,హక్కులను దుర్మార్గంగా హరించివేసిన ఇందిరా గాంధీ ప్రభుత్వం, దేశంలో చీకటి పాలనను కొనసాగించిందని, ఎమర్జెన్సీ ని ఎత్తివేశాక జరిగిన జనరల్ పార్లమెంట్ ఎన్నికలలో ప్రజల నుండి గుణపాఠం తప్పలేదని,కాల క్రమంలో గోరంగా రాజకీయ పతనంను అనుభవించిందని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు.

శుక్రవారం నాడు ఆలేరు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో నాటి ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ,నేటి బీ జే పీ మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అప్రకటిత ఎమర్జెన్సీ దాని దుష్ఫలితాలు అనే అంశంపై సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది.

ఈ సదస్సుకు న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ, బీ జే పీ మోడీ ఎన్ డీ యే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలం,మూడవసారి అధికారంలోకి వచ్చిన యాదాడు పాలన మొత్తం ఎమర్జెన్సీ ని తలపించే విధంగా,ఎమర్జెన్సీ ని ప్రకటించకుండానే బీ జే పీ మోడీ ప్రభుత్వం తన అప్రకటిత ఎమర్జెన్సీ ని అమలు చేస్తూ,ప్రజాస్వామిక విలువలను,కనీస స్వేచ్ఛ ను హరించి వేయడమే కాకుండా,తన ప్రజా,రైతు, కార్మిక వ్యతిరేక దోపిడీ విధానాలను అమలు చేస్తూ వాటిని వ్యతిరేకించిన ప్రజలను,రైతులను,




కార్మికులను,ప్రజాస్వామిక వాదులను, మేధావులను,ఆదివాసీలను, మావోయిస్టులను లక్ష్యంగా చేసుకుని తన ఫాసిస్టు చర్యలను అమలు చేస్తూ బూటకపు ఎన్ కౌంటర్ లను తీవ్రతరం చేస్తూ దేశంలో అశాంతిని,అరాచక పాలనను కొనసాగిస్తుందని కోట్లాది రూపాయల విలువైన అటవీ ఖనిజ సంపదను కొల్లగొట్టుక పోవడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతూ,పిడికెడు మందిగా ఉన్న కార్పోరేట్ ల కోసమే బీ జే పీ మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని,ప్రస్తుత రాజ్యాంగాన్ని మార్చివేసి తన ఆర్ ఎస్ ఎస్ భావజాలంతో కూడుకున్న హిందూత్వ మతపరమైన రాజ్యాంగాన్ని నిర్మించుటకు కుట్రలు చేస్తుందని,ప్రస్తుత రాజ్యాంగాన్ని కూని చేయచూస్తున్నదని ఈ సంక్లిష్టమైన పరిస్థితులలో ప్రజా ఉద్యమాలు తీవ్రతరం కావలసిన అవసరం ఉన్నదని అన్నారు.దశాబ్దానికి పైగా కొనసాగుతున్న మోడీ పాలన అంతా అస్తవ్యస్తమేనని,బ్యాంక్ లు లూటీ,ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం,రైతులకు నష్టకరమైన రైతు చట్టాలను ముందుకు తేవడం,కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులకు నష్టకారమైన 4 లేబర్ కోడ్ లు గా ముందుకు తెచ్చి కార్మికులను ,రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితులు ఒకవైపు ఉంటే,మరోవైపు నిరుద్యోగ యువతకు జీవన భృతి ఇవ్వకుండా, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేయడం,విదేశాలలో మూలుగుతున్న నల్లధనాన్ని వెలికితీసి ఒక్కొక్కరికి 15 లక్షలు బ్యాంక్ లలో జమచేస్తామని చెప్పి నిలువునా మోసం చేయడమే బీ జే పీ మోడీ ప్రభుత్వం యొక్క దేశ అభివృద్ధి అని ఎద్దేవ చేశారు.అంతే కాదు,బీ జే పీ మోడీ ప్రభుత్వం, జీ ఎస్ టీ పేరుతో అతి సామాన్యుల నుంచి మొదలుకొని మద్యతరగతి,కార్మికులు, చిరు ఉద్యోగులు,కష్టజీవుల, పేదల మీద అదనపు ఆర్థిక భారాలను మోపి కోలుకోలేని స్థితికి నెట్టివేసిందే తప్ప ప్రజలకు ఒక్క ప్రయోజనకరమైన పనిని ఈ 11 సంవత్సరాలలో చేసింది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి, ఏ ఐ కే ఎం, ఎస్,ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు వంగాల నర్సింహారెడ్డి,చిర బోయిన కొమురయ్య,కల్లెపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి రీజినల్ అధ్యక్షులు కొంక రాజేశ్వర్.



**నమస్తే హైదరాబాద్ :** మాదకద్రవ్యాల నిర్మూలనలకు విద్యార్థులు.. చిన్ననాటి నుండే నడుం బిగించాలని ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంగారెడ్డి రీజినల్ అధ్యక్షులు కొంక రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డిలు అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అల్లాదుర్గం మండలంలోని ముస్లాపూర్, గడి పెద్దాపూర్ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత భావిభారత పౌరులని, మాదకద్రవ్యాలకు యువత బానిసలు కాకూడదని, దీనికి ఆకర్షితులు అయితే దేశ భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. డ్రగ్స్ ,గంజాయి, గుట్కా, సిగరెట్, తదితర చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని, మంచి సంస్కారం, జ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, పై ఆసక్తి పెంచుకోవాలన్నారు. తల్లిదండ్రులను ,గురువులను గౌరవిస్తూ విద్యార్థులు మంచి నడవడితో ఉంటే ఉన్నత స్థానంలో ఉంటారని పేర్కొన్నారు. మానక ద్రవ్యాల వినియోగం వల్ల కుటుంబంలో జరిగిన నష్టాలు, అనర్థాలు, విద్యార్థులకు వివరించారు. కుటుంబ స్థాయిలోనే వీటిని వ్యతిరేకిస్తే కుటుంబాన్ని రక్షించుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ కోశాధికారి లావణ్య, కోఆర్డినేటర్ దేవల్ల రమేష్, ప్రధానోపాధ్యాయులు రమేష్, డాక్టర్ అశ్విని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మారకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం




**నమస్తే హైదరాబాద్ :** హాలియాప్రభుత్వ డిగ్రీ కళాశాలలో %చీూ- ఖఅఙ × ఖఅస ××% ఆధ్వర్యంలో అంతర్జాతీయ మారకద్రవ్య్వాల వ్యతిరేక దినోత్సవం ను నిర్వహించారు. కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ %ణతీ%. యాదగిరి గారు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటికి బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ యు కాంతయ్య కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విలేఖరులపై సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేస్తున్న యూట్యూబ్ చానెల్ ఆర్గనైజర్ని అరెస్టు చేయాలి పలువురు విలే ఖరులు




**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా తిరుమ లగిరి మండల ప్రముఖ పత్రిక విలే ఖరులపై సోషల్ మీడియా శూద్రసే న యూట్యూబ్ ఛానల్లో తప్పుడు అసత్య ప్రచారాలు చేస్తున్న నకిలీ రెడ్డి కులం పేరుతో శూద్ర సేన అనే ఆర్గనైజేషన్ సృష్టించుకునివసూళ్ల కు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేయాలని పలువురు విలేకరులు తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యా దు చేశారు. యూట్యూబ్ ఛానల్ లో పేర్కొన్న విధంగా మాకుఏవివా దాలతో జోక్యం లేదని శూద్ర సేన పేరుతో ఆయన చేస్తున్నఅరాచకా లను వెలుగులోకి తీసుకొస్తారేమో నని ముందుగానే పథకం ప్రకారం అసత్య ఆరోపణలుచేస్తూ పోలీస్ డిపార్ట్మెంట్ పై,ప్రభుత్వానికి,ప్రజల కు వారధులైన విలేకరులపైబురద జల్లే ప్రయత్నం చేస్తున్నందుకు సం పతియాదగిరి తండ్రికాశయ్య ఫణి గిరి గ్రామస్తుడు,సంపత్ స్టాలిన్ఏ సంపత్ రెడ్డి రకరకాల పేర్లుమార్చు కుంటూ,నేను నక్సలైటునని చెప్పు కుంటూ బెదిరింపులకు పాల్పడు తున్నాడని ఇతనిఆగడాలకుఅడ్డు అదుపు లేకుండా పోయిందనిఇత నిపై సమగ్ర విచారణ జరిపి నిజా నిజాలు వెలుగులోకి తీసుకురావా లని బాధిత విలేకరులు డిమాండ్ చేశారు.ఇతని వెనుక ఓనకిలీ విలే కరి హస్తం ఉన్నట్లు వాళ్లు తెలిపా రు.గతంలో పి.టివి యూట్యూబ్ ఛానల్ నిర్వహించి దాన్ని బ్యాన్ చేయగానే పేరు మార్చి శూద్ర సేన అని చట్ట వ్యతిరేక పరమైన వీడి యోలు అప్లోడ్ చేస్తూ, మావోయి స్టు వీడియోలతో మావోయిస్టుగా ప్రచారం చేసుకుంటున్న ఈ నకిలీ సంపత్ రెడ్డిని అదుపులోకి తీసు కొని యూట్యూబ్ లో చేస్తున్నటు వంటి ఆరోపణలకు ఆధారాలు చూపించాలని పలువురు విలేఖ రులు డిమాండ్ చేశారు.నోరు ఉం ది కదా అని సోషల్ మీడియాలో ఏది పడితే అది వాగితే తప్పుడు సమాచారం ప్రసారం చేసినందుకు చట్టపరమైన చర్యలు తప్పవుఅని వారు హెచ్చరించారు.ఆయనఅధీ నంలో ఉన్న యూట్యూబ్ ఛానల్ ఏ కంటెంట్ పై పని చేస్తుందోపజల కు వివరించాలని,రిపోర్టర్లను రిక్రూ ట్ చేసుకునే అధికారం ఆయనకు, ఆఛానల్ కు లేదని ప్రభుత్వంతగు విచారణ జరిపి చట్ట ప్రకారంగా త గు చర్యలు తీసుకోవాలని పలు వురు విలేకరులు కోరారు.

# మోకిలా గ్రామపంచాయతీ ఆవరణలో డ్రగ్స్ మాదకద్రవ్యాలపై, అవగాహన సదస్సు




**నమస్తే హైదరాబాద్ :** శంకర్ పల్లి మాదకద్రవ్యాల వినియోగాన్ని నియంత్రించేందుకు మోకిల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ మరియు మాదకద్రవ్యాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. “సే నో టు డ్రగ్స్” నినాదంతో మోకిల ప్రధాన రహదారిపై కొండకల్ జిల్లా ఉన్నత పాఠశాల మరియు ప్రాచీన్ గ్లోబల్ పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మోకిల గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశంలో మాదకద్రవ్యాల వాడకంతో కలిగే ఆరోగ్య నష్టాలు, కుటుంబాలపై ప్రభావం వంటి




అంశాలపై విద్యార్థులకు అధికారులు వివరించారు. మాదకద్రవ్యాల జోలికి వెళ్లకుండా ఉండాలని, ఎవైనా మిత్రులు వాటికి బానిసలైతే తక్షణమే ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారికి సూచించారు. ఇందులో భాగంగా కొండకల్ జిల్లా ఉన్నత పాఠశాలలో మంగళవారం డ్రగ్స్ పై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను సత్కరించి బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులతో ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో మోకిల సీఐ వీరబాబు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ సమరం రెడ్డి, ఎస్ఐ కోటేశ్వరరావు, పద్మ, చెన్న రెడ్డి కానిస్టేబుళ్లు , గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య, మండల కురుమ సంఘ అధ్యక్షుడు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గౌండ్ర సత్యం, సొసైటీ చైర్మన్ వేణుగోపాల్, శేఖర్, అజమ్, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొన్నారు ,

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి



**నమస్తే హైదరాబాద్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీఓ సత్యాంజనేయ ప్రసాద్ అన్నారు. గురువారం ఆలేరు మండలంలోని కొలనుపాకలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ అంచనా ప్రకారం ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఏపీఎం మీనా తదితరులు ఉన్నారు.

# పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు పొట్టబత్తిని మల్లికార్జున్ మాతృమూర్తి వెంకటలక్ష్మి ఇటీవల మృతి చెందడం జరిగింది. వారి కుటుంబాన్ని ఆలేరు మాజీ శాసనసభ్యులు శ్రీమతి గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, కటకం స్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు, పార్టీ సీనియర్ నాయకులు కటకం వెంకటేశం, బింగి బాలరాజు, కలకుంట్ల పోచయ్య, కటకం చిన్న వెంకటేష్, లోక శ్రీశైలం, యువజన నాయకులు గంధమల్ల సురేష్, పిట్టల వెంకటేష్, మోత్కూపల్లి బాలకృష్ణ, కటకం పృధ్విరాజ్, ఉచ్చేంతల కవీందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సినిమా



## మరో హీరోయిన్ దొరికేసిందో రోయ్..!
## అందంలో తల్లిని మించి పోయిందిగా..!!

సినిమా ఇండస్ట్రీలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఎంతో మంచి మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. వారిలో నటి ప్రగతి ఒకరు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించి మెప్పించింది ఈ చిన్నది. విభిన్న పాత్రల్లో నటించి ప్రేక్షకులను ఆకట్టుకుంది సీనియర్ నటి. ప్రగతి ఎక్కువగా సహాయ పాత్రలలో నటించింది. ఏమైంది ఈవేళ సినిమాలో ఆమె పోషించిన హీరో తల్లి పాత్రకు ఉత్తమ సహాయనటిగా నంది పురస్కారం లభించింది. ప్రగతి కేవలం నటి మాత్రమే కాదు. 2023లో నిర్వహించిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ లో ఆమె కాంస్య పతకం సాధించింది. సినిమాల్లో ఎక్కువగా ఆమె హీరోఎం హీరోయిన్స్ తల్లి పాత్రలు చేసి ప్రేక్షకులను మెప్పించింది. సినిమా ఏదైనా ప్రగతి ఖచ్చితంగా ఉంటారు. ఇక సినిమాల్లోనే కాదు సోషల్ మీడియాలోనూ ప్రగతి చాలా యాక్టివ్ గా ఉంటారు. రెగ్యులర్ గా ఆమె వర్కౌట్ వీడియోలను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటూ ఉంటారు. వర్కౌట్ వీడియోలతో ఆమె ఎంతో మందికి ఇంస్ప్రెషన్ గా నిలుస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రగతి కూతురిని ఎప్పుడైనా చూశారా.? ఆమె ఎక్కువగా బయటకు రారు. సినిమా ఫ్యాక్షన్స్ లోనూ ప్రగతి కూతురు కనిపించింది తక్కువే. ఆమె పేరు గీత. చిన్న వయస్సులోనే పెళ్లి చేసుకున్న ప్రగతి. ఆపై ఇద్దరు పిల్లలకు అమ్మగా మారింది. ఆ తర్వాత భర్త నుంచి విడిపోవడంతో ఇద్దరు పిల్లల బాధ్యతను భుజానకెత్తుకుంది. సింగిల్ మదర్ గా ఎన్నో కష్టాలు పడుతూ కొడుకు, కూతుర్లను పెంచి పెద్ద చేసింది. ఇక ప్రగతి కూతురు గీత విషయానికొస్తే అందంలో అచ్చం అమ్మలనే ఉంటుంది ఈ అమ్మడు. అయితే ప్రస్తుతం చదువుపైనే దృష్టి సారించిన గీత ఇండస్ట్రీలోకి వస్తుందో లేదో ఇంకా క్లారిటీ లేదు. ఇప్పుడు మాత్రం ప్రగతి కూతురు ఫొటోలు సోషల్ మీడియాలో బాగా వైరలవుతున్నాయి.



# రోజూ తినే అన్నంతో ఆరోగ్యానికి ముప్పా..!



గ్లోబల్ వైద్య జర్నల్ లో వచ్చిన అధ్యయన వివరాల ప్రకారం.. 2050 నాటికి ఆసియా ఖండంలోని అనేక దేశాల్లో ప్రధానంగా తినే అన్నం వల్ల క్యాన్సర్ ముప్పు పెరిగే అవకాశముందని తేలింది. వీటిలో భారత్, చైనా, బంగ్లాదేశ్, నేపాల్, వియత్నాం, థాయిలాండ్, ఫిలిప్పీన్స్ లాంటి దేశాలు ముందు వరుసలో ఉన్నాయి. ఈ పరిశోధన అమెరికాలోని కొలంబియా విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నిర్వహించారు. తాజా సమాచారం ప్రకారం.. వాతావరణంలో జరిగే మార్పుల వల్ల నేలలోని మూలకాలు మారిపోతున్నాయి. ముఖ్యంగా ఆర్సెనిక్ అనే విషపదార్థం స్థాయి పెరుగుతోందని అధ్యయనంలో తేలింది. ఈ ఆర్సెనిక్ అన్నంలోకి చాలా సులభంగా చేరుతుంది. మట్టిలో ఉండే ఆర్సెనిక్, సాగునీటిలో ఉన్న ఆర్సెనిక్ వలన వరి ధాన్యంలో ఇది ఎక్కువగా నిల్వ ఉంటుంది. వండే సమయంలో ఉపయోగించే నీటిలో ఆర్సెనిక్ ఉంటే అది కూడా అన్నంలోకి చేరే అవకాశం ఉంటుంది. మన శరీరంలో ఆర్సెనిక్ చేరితే ఇది ఊపిరితిత్తులు, మూత్రాశయం, చర్మం లాంటి అవయవాలలో క్యాన్సర్ ఏర్పడే అవకాశాన్ని పెంచుతుంది. ఇది మాత్రమే కాకుండా.. గుండె సంబంధిత వ్యాధులు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక వ్యాధుల ముప్పు కూడా పెరుగుతుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే ముందుగా మట్టి నీటి నాణ్యతపై కఠిన నియంత్రణ అవసరం. అలాగే వరి సాగు విధానాల్లో మార్పులు తీసుకురావాలి. ప్రాంతాల వారీగా పర్యావరణ పరిరక్షణ, శుద్ధి విధానాలు పాటించడం ద్వారా దీన్ని నియంత్రించవచ్చు. వర్షపు నీటి వాడకం, పదార్థాల శుద్ధి, ఆరోగ్యదాయక వంట నీటి వినియోగం లాంటి అంశాలపై గ్రామ స్థాయిలో అవగాహన పెరగాలి. అన్నం మన జీవితంలో విడదీయరాని భాగం. అయితే మారుతున్న వాతావరణం అన్నంపై చూపే ప్రభావం మన ఆరోగ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తోంది. కాబట్టి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అన్నం పండించడంలో, శుద్ధి చేయడంలో, వాడటంలో మార్పులు తీసుకురావడం చాలా అవసరం.

# పెరుగుతున్న బంగారు రుణాలు.. బ్యాంకులు రుణాలిచ్చేదిలా..!



అత్యవసరంగా సొమ్ము అవసరమైనప్పుడు గోల్డ్ లోన్ ఒక ఉపయోగకరమైన ఎంపికగా ఉంటుంది. చాలా మంది బంగారు ఆభరణాలను సెక్యూరిటీగా తాకట్టు పెట్టి డబ్బు తీసుకుంటారు. చాలా సులభంగా నిధులు పొందడానికి త్వరిత, సులభమైన మార్గంగా గోల్డ్ లోన్స్ ఉంటాయి. బంగారు రుణం అనేది ఒక రకమైన సెక్యూర్డ్ రుణం. గోల్డ్ లోన్ ద్వారా మీ బంగారు ఆభరణాలు, నాణేలు లేదా కడ్డీలను బ్యాంకు లేదా ఆర్థిక సంస్థకు సెక్యూరిటీగా ఇవ్వడం ద్వారా డబ్బు పొందవచ్చు. అయితే రుణ మొత్తం బంగారం ప్రస్తుత మార్కెట్ విలువపై ఆధారపడి ఉంటుంది. మీరు రుణం, వడ్డీని పూర్తిగా చెల్లించిన తర్వాత మీ బంగారం మీకు తిరిగి ఇస్తారు. గోల్డ్ లోన్ తీసుకోవడం ఇలా

మీరు మీ బంగారు ఆభరణాలు లేదా నాణేలతో బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీను సందర్శించాల్సి ఉంటుంది. వారు స్వచ్ఛత, బరువును తనిఖీ చేస్తారు. 18 నుండి 24 క్యారెట్ల మధ్య బంగారం మాత్రమే తాకట్టుకు తీసుకుంటాయి.

రుణదాత మీ బంగారం విలువను లెక్కించడానికి బంగారం ప్రస్తుత మార్కెట్ ధరను తనిఖీ చేస్తారు.

విలువ ఆధారంగా బ్యాంకులు మీకు రుణం మంజూరు చేస్తాయి. సాధారణంగా మీ బంగారం విలువలో 75 శాతం వరకు ఉంటుంది. అలాగే డబ్బు కూడా అదే రోజు ఖాతాలో వేస్తారు.

మీరు లోన్‌ను వివిధ మార్గాల్లో తిరిగి చెల్లించవచ్చు. ఈఎంఐల ద్వారా, నెలవారీ వడ్డీని చెల్లించి, అసలును తరువాత చెల్లించండి లేదా వన్-టైమ్ బుల్లెట్ చెల్లింపును ఉపయోగించండి.

పూర్తి రుణ మొత్తం, వడ్డీ చెల్లించిన తర్వాత మీ బంగారాన్ని అదే స్థితిలో తిరిగి ఇస్తారు.

గోల్డ్ లోన్స్‌పై ఆసక్తి ఇందుకే

గోల్డ్ లోన్స్ సాధారణంగా ప్రాసెస్ చేసి నగదు నిమిషాల్లో ఇస్తారు.

బంగారాన్ని సెక్యూరిటీగా ఉపయోగిస్తారు కాబట్టి మీరు జీతం స్లిప్‌లు లేదా ఆదాయ పత్రాలను చూపించాల్సిన అవసరం లేదు.

మీరు 3 నుండి 36 నెలల వరకు రుణ నిబంధనలను ఎంచుకోవచ్చు.

వ్యక్తిగత రుణాలతో పోలిస్తే బంగారు రుణాలకు తరచుగా తక్కువ వడ్డీ ఉంటుంది.

మీరు తిరిగి చెల్లింపులను మిస్ అయితే తప్ప మీ క్రెడిట్ స్కోర్ సురక్షితంగా ఉంటుంది.

# టీమిండియాకు బిగ్ షాక్.. రెండో టెస్టుకు కీలక ప్లేయర్ దూరం



లీడ్స్ టెస్ట్ మ్యాచ్‌లో ఐదు సెంచరీలు సాధించినప్పటికీ టీం ఇండియా ఓడిపోయింది. ఇందుకు చాలా కారణాలున్నాయి. అయితే ఇప్పుడు వాటన్నిటినీ మర్చిపోయి ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతున్న 2వ టెస్ట్ మ్యాచ్‌కు టీమిండియా సన్నాహాలు ప్రారంభించింది. ఈ మ్యాచ్ జూలై 2 నుండి ప్రారంభమవుతుంది. కానీ ఈ మ్యాచ్‌కు ముందు, గిల్ సేనకు భారీ ఎదురు దెబ్బ తగిలేలా ఉంది. లీడ్స్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీసిన జస్‌ప్రీత్ బుమ్రా ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మ్యాచ్‌కు దూరమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. నిజానికి, లీడ్స్ టెస్ట్‌లో భారత్ ఓటమికి ప్రధాన కారణం బౌలింగ్ వైఫల్యమే. బుమ్రా తప్ప మరే ఇతర బౌలర్ సమర్థవంతంగా రాణించలేకపోయాడు. ఇప్పుడు స్పీడ్ స్టర్ గనక 2వ టెస్ట్‌కు దూరమైతే భారత జట్టుకు మరిన్ని సమస్యలు తప్పవు. నిజానికి, టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందే, జస్ప్రీత్ బుమ్రా 5 మ్యాచ్‌లలోనూ ఆడటం లేదని వార్తలు వచ్చాయి. అతను కేవలం 3 టెస్ట్ మ్యాచ్‌లలో ఆడతాడని సెలెక్టర్లు చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఇదే విషయంపై టీం ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి మాట్లాడుతూ, 'బుమ్రా ఏ మూడు మ్యాచ్‌లు ఆడతాడనేది పెద్ద ప్రశ్న. బుమ్రా 3 మ్యాచ్‌లు మాత్రమే ఆడతాడని నివేదిక నిజమైతే, అతను రెండవ టెస్ట్ మ్యాచ్‌కు దూరంగా ఉంటాడు. ఎందుకంటే బుమ్రా లార్డ్స్‌లో జరుగుతున్న మూడవ మ్యాచ్‌లో ఆడాలనుకుంటున్నాడు. లార్డ్స్ మైదానం ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది. కాబట్టి బుమ్రా ఇక్కడ బాగా బౌలింగ్ చేయగలడు"లార్డ్స్ టెస్ట్ మ్యాచ్ కు ముందు బుమ్రాకు తగినంత విశ్రాంతి ఇవ్వాలి. ఒక వేళ అతను ఎడ్జ్ బాస్టన్ లో ఆడితే, అతను లార్డ్స్ లో ఆడలేడు. ఎందుకంటే రెండు మ్యాచ్ ల మధ్య నాలుగు రోజుల గ్యాప్ మాత్రమే ఉంది. అయితే, బుమ్రాను ఏ టెస్టుల్లో ఆడించాలో, ఏ టెస్టులు ఆడకూడదో జట్టు యాజమాన్యం నిర్ణయం తీసుకుంటుంది. రెండో టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రాను ఆడించకపోతే, ఆ టెస్ట్ మ్యాచ్‌లో కూడా భారత్ ఓడిపోయే ప్రమాదం ఉంది. తొలి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా చాలా ఓవర్లు వేశాడు. ఇప్పుడు అతనికి విశ్రాంతి అవసరం. అలాగే, ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో టీమ్ ఇండియా రికార్డు చాలా పేలవంగా ఉంది. అందువల్ల, రెండో టెస్ట్‌లో జట్టు ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉంటుందో చూసేందుకు ఆసక్తి గా ఎదురుచూస్తున్నాను' అని రవిశాస్త్రి పేర్కొన్నారు. ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి విజయం కోసం టీమ్ ఇండియా చాలా సంవత్సరాలుగా ఎదురుచూస్తోంది. ఎందుకంటే భారత జట్టు ఇక్కడ ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు. ఈ మైదానంలో భారత జట్టు చాలాసార్లు గెలుపుకు దగ్గరగా వచ్చి ఓడిపోయింది లేదా డ్రా చేసుకుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో టీమ్ ఇండియా ఏడు మ్యాచ్‌లు ఆడింది. వీటిలో మూడుసార్లు ఇన్నింగ్స్ తేడాతో ఓడిపోయింది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..